క్లుప్తంగా

ఆడికృత్తిక పూజల్లో జెడ్పీ చైర్మన్



పూజల్లో జెడ్పీ చైర్మన్, నాయకులు

పలమనేరు: స్థానిక టీఎస్ అగ్రహారంలోని శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన ఆడికృత్తిక పూజల్లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆలయాభివృద్ధికి తనవంతు సాయం చేస్తానన్నారు. ఆయనకు ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, నాయకులు చంద్రప్ప తదితరులు సాదర స్వాగతం పలికారు.

సోలార్ లైట్లు, రేషన్ కార్డుల పంపిణీ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని అయ్యావాండ్ల పల్లె, దిగువ పోకలవారిపల్లె పంచాయతీల్లో తోపుడు బండ్లపై కూరగాయలు విక్రయించే వారికి 9 సోలార్‌లైట్లు, కొత్తగా మంజూరైన 10 రేషన్ కార్డులను గురువారం స్థానిక ఎంపీటీసీ పోకల చంద్ర పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ సుబ్రమణ్యంరెడ్డి, గంగయ్య, చెంగల్రాయులు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలలో 12 మందికి ఉద్యోగాలు



ఎంపికైన విద్యార్థులతో ఐటీఐ, హిండాల్కో సిబ్బంది

శాంతిపురం: అబకలదొడ్డి వద్ద ఉన్న ప్రభుత్వ ఐటీఐలో గురువారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 12 మంది ఉద్యోగాలకు, 23 మంది అప్రెంటిషిప్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ జి.నగేష్ తెలిపారు. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిండాల్కో కుప్పం బ్రాంచ్ హెచ్‌ఆర్ మేనేజర్ విమల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఫిట్టర్, టర్నర్, మిషనిస్ట్ ట్రేడ్ల నుంచి మొత్తం 35 మంది విద్యార్థులకు అవకాశాలు దక్కాయని చెప్పారు.

రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



గడ్డి కత్తిరింపు యంత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ యంత్రాలను ఇస్తోందని ఎంపీపీ యువరాజు అన్నారు. గురువారం మండలంలోని కృష్ణాపురం పంచాయతీలో పశువర్ధకశాఖ ఆధ్వర్యంలో రాయితీపై గడ్డి కత్తిరింపు యంత్రాలను రైతులకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. గడ్డి కత్తిరింపు యంత్రం ధర రూ.33,882 అని, దీనిని రాయితీపై రూ.20,382 లకే ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ నాగరాజు, పశువైద్యులు జయశ్రీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

పుంగనూరు: మండలంలోని ముడిబాపనపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యసేవల విషయమై రోగులు, మెడికలాఫీసర్ డాక్టర్ సల్మాతో మాట్లాడారు. తొలుత పాలెంపల్లె పాఠశాలలో విద్యార్థులకు డీవార్మింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయల కన్వీనర్ చెంగారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బహిరంగ సభ

గుడుపల్లె: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల బహిరంగ సభను గురువారం స్థానిక సీఎల్‌ఆర్‌సీ భవనంలో డ్వామా పీడీ గంగాభవాని అధ్యక్షతన నిర్వహించారు. 2022ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31వ తేది వరకు చేసిన చేసిన మొత్తం ఉపాధి పనులు, వ్యయం, చెల్లింపులకు సంబంధించి వివరాలు వెల్లడించారు. మొత్తంగా 18 గ్రామ పంచాయతీలలో సామాజిక బృందం తనిఖీలు చేసింది. క్షేత్ర స్థాయి అధికారుల నుంచి 2,31,480 రూపాయలు రికవరీ చేసినట్లు పీడీ చెప్పారు. కార్యక్రమంలో డీవీఓ భాగ్యలక్ష్మి, ఏపీఓ ధనయ్య, ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రామకుప్పం: మండలంలోని గొరివిమాకులపల్లె పంచాయతీ సాకలకుప్పానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మునివెంకటప్ప గురువారం మృతి చెందాడు. చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఆదేశాలతో జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, పార్టీ మండల కో-కన్వీనర్ చంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ వాణి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలకు రూ.13 వేలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

దుప్పిని కాపాడారు

రామకుప్పం: మండలంలోని పంద్యాలమడుగు పంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకుడు రాంబాబు గురువారం సాయంత్రం దుప్పిని కాపాడారు. అటవీ ప్రాంతం నుంచి దుప్పి గ్రామాల వైపు రావడంతో కుక్కలు దానిని వెంబడించాయి. రాంబాబు తన పొలం వద్ద ఇది గమనించి కుక్కలను తరిమి దుప్పిని రక్షించాడు. వెటర్నరీ సిబ్బందితో వైద్యం చేయించి అటవీ అధికారులకు అప్పగించారు.

నులి పురుగుల నిర్మూలనతో ఆరోగ్యం

పలమనేరు నియోజకవర్గం

పలమనేరు: నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. నులి పురుగుల నిర్మూలనకు ప్రతి ఆరునెలలకోసారి ఈ మాత్రలను వేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ అనొకి, సిబ్బంది జయశంకర్ పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంతోపాటు పత్తికొండ పీహెచ్‌సీల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యాధికారులు శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి పంపిణీ చేశారు. ప్రతి ఆరునెలలకోసారి ఈ మాత్రలు తీసుకోవడం వల్ల కడుపులో నులిపురుగులు పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. దీని ఆవశ్యకతను తెలియజేసేలా పోస్టర్లను ఆవిష్కరించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. 2 నుండి 19 ఏళ్లలోపు వారికి భోజనం తరువాత ఒక మాత్ర(400ఎంజీ) మింగించాలని చెప్పారు.పెద్దపంజాణి వైద్యాధికారి మురళీకృష్ణ, ఎంఈఓ-1 గోపాల్ రెడ్డి, ఎంఈఓ-2 తులసీరామ్, సీహెచ్‌ఓ కరుణాకర్, సబ్‌యూనిట్ అధికారి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులు మాత్రలు పంపిణీ చేశారు. బైరెడ్డిపల్లె, తీర్థం పీహెచ్‌సీ వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్ మాట్లాడారు. నులిపురుగుల కారణంగా పిల్లలు, గర్భిణులు రక్తహీనత సమస్యతో బాధపడుతుంటారని, చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే నులి పురుగుల సమస్య బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యసిబ్బంది, ఆయా స్కూళ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వి.కోట: మండలంలో ఓగు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ యువరాజు ఆధ్వర్యంలో నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ చేశారు. మండలంలోని 155 పాఠశాలల్లో 19,000 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్నట్లు తెలిపారు. ఓగు వైద్యాధికారిణి మాధవి, రాజేష్ నాయక్, వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.



గంగవరం : గండ్రాజుపల్లె జెడ్పీ హైస్కూల్‌లో..

పుంగనూరు నియోజకవర్గం

చౌడేపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ , వైద్య బృందం పర్యవేక్షణలో విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రలను ఇచ్చారు. డాక్టర్ పూజ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 2 నుంచి 19 ఏళ్లలోపు వారికి 9,245 మందికి మాత్రలను అందజేశామన్నారు. ఎంఈఓ కేశవరెడ్డి, ప్రిన్సిపల్ సుబ్రమణ్యం, పీహెచ్‌ఎన్ కృష్ణవేణి, ఎంపీహెచ్ఈఓ రాజు, హరి, సూపర్‌వైజర్ రమాదేవి, ఏఎస్ఎం లత తదితరులు పాల్గొన్నారు.

సదుం: మండలంలోని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ పరిధిలోని 50 పాఠశాలలు, 53 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు గురువారం పంపిణీ చేసినట్లు డాక్టరు గిరీష తెలిపారు. స్థానిక ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో డాక్టర్ చరణ్ ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు ఉదయభాస్కర్, నీలకంఠ, జానకి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు హైస్కూలులో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను స్థానిక సర్పంచ్ షుకూర్ పంపిణీ చేసి మాట్లాడారు. డాక్టర్ జానకిరావు, హెచ్‌ఎం శ్రీవాణి, ముప్పల నరశింహులు శెట్టి, హెల్త్ సూపర్‌వైజర్ శారద, ఎస్‌ఎంసీ చైర్మన్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: నులి పురుగుల నిర్మూలనతో విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు నులి పురుగుల మాత్రల పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు రిజ్వాన్, దినేష్ కుమార్ నాయక్, ఎంఈఓ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, సీహెచ్‌ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గం

రామకుప్పం: మండలంలోని విజలాపురం కస్తూర్బా పాఠశాలలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్, సర్పంచ్ విజలాపురం బాబురెడ్డి విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మొత్తం 4,087 మంది విద్యార్థులకు ఈ మాత్రలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఎంపీపీ సుబ్రమణ్యం, ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రామేగౌడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత మురుగేష్, పాఠశాల కమిటీ చైర్మన్ రత్నప్ప, డాక్టర్ సాదియా, హెల్త్ అసిస్టెంట్ బాలు, టీచర్లు పాల్గొన్నారు.



రామకుప్పం: విజలాపురం కస్తూర్బా పాఠశాలలో



పెద్దపంజాణి మండలంలో..



బైరెడ్డిపల్లె : తీర్థం జెడ్పీ హైస్కూలులో..



చౌడేపల్లె : జూనియర్ కళాశాలలో..



సదుం: మాత్రలు మింగిస్తున్న డాక్టర్ చరణ్



రొంపిచెర్ల : బాలికల ఉన్నత పాఠశాలలో..

నెలాఖరులోపు పనులన్నీ పూర్తిచేయాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

చౌడేపల్లె: మండలానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని, కేటాయించిన పనులన్నీ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, మంజూరైన నిధులతో అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు ప్రజలకు అవసరమైన పనులు చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండలవ్యాప్తంగా 101 పనులు గుర్తించారని, వీటిలో పంచా యతీ రాజ్ శాఖ 7, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ 17 పనులు పూర్తి చేశాయన్నారు. మిగిలిన 84 పనులతోపాటు నిర్మాణ దశలో ఉన్న 4 ఆర్బీకేలు, 4 హెల్త్ సెంటర్ల నిర్మాణ పనులు, మంజూరైన ఇరిగేషన్ శాఖ పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీలు రెడ్డిప్రకాష్, రుక్మిణమ్మ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీడీఓ సుధాకర్, పీఆర్ డీఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటుపై నిరసన

శాంతిపురం: జనావాసాల సమీపంలో సెల్ ఫోన్ టవర్‌ను ఏర్పాటును నిరసిస్తూ అడ్డుకున్న సంఘటన గురువారం దండికుప్పంలో చోటుచేసుకుంది. వివరాలు..గ్రామ శివార్లలోని జియో టవర్ వద్ద మరో టవర్ నిర్మాణానికి ఎయిర్‌టెల్ సంస్థ ప్రతినిధులు పనులు చేస్తున్నారు. ఇప్పటికే కాంక్రీట్ పనులు పూర్తి చేసిన సిబ్బంది గురువారం టవర్ నిర్మాణ సామగ్రిని లారీలో తీసుకువచ్చారు. ఉన్న ఒక్క టవర్‌తోనే తాము ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటుంటే మరో టవర్ పనులు చేయరాదని మహిళలు అడ్డుకున్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశామని వారు చెప్పారు. పోలీసులు వచ్చి ఇరు వర్గాలతో చర్చిస్తున్న సమయంలో ఓ యువకుడు అక్కడ ఉన్న జియో టవర్‌ను ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. దీంతో సామగ్రి ఉన్న లారీని పోలీసులు అక్కడి నుంచి పంపివేశారు. అయితే తాము నిబంధనల ప్రకారమే పనులు చేస్తున్నామని మొబైల్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

ఉత్సవమూర్తుల ఊరేగింపు

సదుం: స్థానిక వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులను గురువారం ప్రత్యేక వాహనంలో ఊరేగించారు. స్వామి వారికి భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి, మల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కమ్మిరెడ్డి, మురళి పాల్గొన్నారు.



వాహనంలో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ రిపోర్టులు అందజేస్తున్న హెచ్ఎం శ్రీవాణి

పులిచెర్ల(కల్లూరు): విద్యార్థుల చదువుల విషయంలో వారి తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని హెచ్ఎం శ్రీవాణి అన్నారు. గురువారం కల్లూరు హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో వారు సాధించిన ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ రిపోర్టు) తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థులను సక్రమంగా పాఠశాలకు పంపడంతోపాటు విద్యాభివృద్ధిలోకూడా భాగస్వాములు కావాలని కోరారు. ఎస్ఎంసీ చైర్మన్ రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జగనన్న గోరుముద్ద' తనిఖీ

సోమల: మండలంలోని కందూరు జెడ్పీ హైస్కూలులో గురువారం ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచ్ బాషా మసూద్ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో భోజనం పెట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం వైద్యాధికారులు నీలిమ, విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, పీసీ కమిటీ చైర్మన్ గాలి సురేష్, ఆర్బీకే చైర్మన్ వెంకటేష్, సచివాలయ కన్వీనర్ పగడాల శివకుమార్, జేఈ రెడ్డెప్ప, టీచర్లు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్సీ భరత్



పొగురుపల్లెలో లబ్ధిదారులకు బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్

గుడుపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత కలిగిన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ పునరుద్ఘాటించారు. గురువారం మండలంలోని పొగురుపల్లె, చింతరపాళ్యం, కె.గొల్లపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. నాలుగేళ్లలో ఆయా కుటుంబాలు పొందిన వివిధ పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వివరించారు. మొత్తం 136 కుటుంబాలతో మాట్లాడారు. తాము పొందిన లబ్ధితో ఎలా జీవన ప్రమాణాలు మెరుగు పరచుకున్నామో పలువురు లబ్ధిదారులు ఆయనకు తెలియజేశారు.

నేడు సంగనపల్లెలో..

సంగనపల్లె గ్రామ పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని ఎమ్మెల్సీ చెప్పారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సర్పంచ్ లక్ష్మి మీనాక్షి, ఎంపీటీసీ రాజేశ్వరి, రెస్కో మాజీ చైర్మన్ సోమశంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు అనంతరెడ్డి, రెస్కో డైరెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, గజేంద్రరెడ్డి, సోమప్ప, తిమ్మప్ప, ఈఓపీఆర్‌డి శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుల కడుపు కొట్టిన నీచ చరిత్ర బాబుదే!

రొంపిచెర్ల: సాగు నీటి ప్రాజెక్టు పనులను అడ్డుకుని, కోర్టులలో కేసులు వేసి, రైతుల కడుపు కొట్టిన నీచ చరిత్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మండిపడ్డారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. చంద్రబాబుకు రక్షణ కల్పిస్తున్న పోలీసులపై పుంగనూరులో టీడీపీ కార్యకర్తలు, గూండాలు దాడులు చేయడం తగదన్నారు. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎదుర్కొనే సత్తా లేక, అలజడి సృష్టించాలని, స్థానికేతరులను తీసుకువచ్చి దాడులు చేయించారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ పోలీసులను టార్గెట్ చేసి మాట్లాడడం శోచనీయమన్నారు. దౌర్జన్యాలు, దాడులు చేసే సంస్కృతి టీడీపీదేనని విమర్శించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్, సూర్య నారాయణ రెడ్డి, సదా శివరెడ్డి, యర్రంరెడ్డి, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడివంక ఆలయ ఆదాయం రూ.24.5లక్షలు



గుడుపల్లె: గుడివంక శ్రీ వల్లీదేవ సేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో ఆలయానికి మొత్తం 24,50,920 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ చైర్మన్ సుబ్రమణ్యం తెలిపారు. గురువారం హుండీ ఆదాయం లెక్కించారు. హుండీ, లడ్డు ప్రసాదం, తలనీలాలు, అంగళ్ల గేటు, ఉత్సవాల టోకెన్లు, ఇతరత్రా వాటి ద్వారా ఈ ఆదాయం లభించిందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ చలపతి, ఇన్‌స్పెక్టర్ కమలకరన్, అర్చకులు వీరశేఖరయ్య, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలుగుజాతి వెలుగురేఖ శంకరంబాడి



పలమనేరులో..



పుంగనూరులో..

పలమనేరు/పుంగనూరు: తెలుగుజాతి వెలుగురేఖ శంకరంబాడి అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు, పుంగనూరు జెడ్పీ బాలికల హైస్కూలు హెచ్ఎం రుద్రాణి అన్నారు.మాతెలుగుతల్లికి మల్లెపూదండ గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతిని గురువారం పలమనేరు, పుంగనూరులో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించి మాట్లాడారు. సుందరాచారి మన జిల్లా వాసి కావడం.. అందులోనూ ఉపాధ్యాయుడు కావడం అందరికీ గర్వకారణమన్నారు. ఆయన తమిళుడైనప్పటికీ తెలుగుపై ఎంతోపట్టు సాధించారని ఆయన సేవలను స్మరించారు.రాష్ట్ర ప్రభుత్వం సుందరాచారి జ్ఞాపకార్థంగా తిరుపతిలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం విద్యార్థులకు శంకరంబాడి రచించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో పుష్ప, సుదర్శనాచారి, నరేంద్ర, శివశంకర్‌రెడ్డి, హెచ్ఎం చలపతి, పీఆర్టీయూ అధ్యక్షులు జీవి.రమణ, ఉపాధ్యాయులు, అపర్ణ, సుజాత, ముత్యాలు, రామకృష్ణ, లత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రైతులు అభివృద్ధి చెందాలి

పుంగనూరు: చిన్న, సన్నకారు రైతులందరూ రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో చేరి, అభివృద్ధి చెందాలని ఉద్యానవనశాఖాధికారి సంతోషికుమారి కోరారు. గురువారం రైతు ఉత్పత్తిదారుల సమావేశం పట్టణంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, ఇప్పటి వరకు 420 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, కేంద్రం వాటాగా ఇప్పటి వరకు రు.15 లక్షలు సంఘానికి మంజూరు చేసిందన్నారు. మానవహక్కుల సంస్థ కార్యదర్శి సుజాత, మాస్ సంస్థ మేనేజర్ డాక్టర్ ఎస్.ప్రహ్లాద, సంఘ ప్రతినిధులు హరికిషోర్‌రెడ్డి, జానకి, రెడ్డెప్ప, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుబ్రమణ్యం, రైతులు పాల్గొన్నారు.

సారా స్వాధీనం

రొంపిచెర్ల: మండలంలోని మోటుమల్లెల గ్రామ పంచాయతీ వంకిరెడ్డిగారిపల్లె సమీపంలోని కోమటగుట్టలో గురువారం పులిచెర్ల ఎస్ఈబీ సీఐ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో సెబ్ పోలీసులు దాడి చేశారు. అక్కడ చెంగల్‌రాయులు (55) అనే అతడిని అరెస్ట్ చేసి 20లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 300 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. నిందితుడిని పీలేరు కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించారు. ఈ దాడులలో ఎస్ఐ కవీశ్వరనాయుడు, కానిస్టేబుళ్లు సుధాకర్, మధు, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దగెరిగపల్లెలో 'పొలంబడి'

రామకుప్పం: రైతులకు14 వారాలు శిక్షణనిచ్చి వ్యవసాయ నిపుణులు చేయడమే పొలంబడి ఉద్దేశమని జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ అన్నారు. మండలంలోని పెద్దగెరిగపల్లెలో గురువారం వేరుశనగ పంట పొలంబడి క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఏఓ అమృత, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వార్డులకు నామినేషన్లు

శాంతిపురం: ఈ నెల 19న ఉప ఎన్నికలు జరగనున్న 3 గ్రామ పంచాయతీలలోని ఒక్కో వార్డుకు మొత్తం 9 నామినేషన్లు దాఖలు అయ్యాయి. దండికుప్పం పంచాయతీలోని 3వ వార్డుకు చంద్రమ్మ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆమె ఏకగ్రీవ ఎన్నిక లాంఛనం కానుంది. కడపల్లె పంచాయతీలోని 10వ వార్డుకు నాగమ్మ, సుధాకర్, గజేంద్ర, సుబ్రమణ్యం, ప్రకాష్, మఠం పంచాయతీలోని 10వ వార్డుకు రమణప్ప, గోపాల్, సిద్దేష్ నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీఓ హేమమాలిని తెలిపారు.

89 పెద్దూరు గ్రామ పంచాయతీలో..

రామకుప్పం: మండలంలోని 89 పెద్దూరు గ్రామ పంచాయతీ 6వ వార్డు ఉప ఎన్నికకు సంబంధించి మొత్తం 4 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట రమేష్ తెలిపారు. గురువారం వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి సి.గోవిందప్ప పార్టీ నాయకులతో వచ్చి నామినేషన్ వేశారు.

వేతనాల పెంపు

వి.కోట: మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు పెంచినట్లు సర్పంచ్ పిఎస్.లక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ, 20 ఏళ్లుగా 33 మంది కాంట్రాక్ట్ సిబ్బంది పనిచేస్తున్నారని, వారికి ప్రస్తుతం రూ.10 వేతనాన్ని ఈ నెల నుంచి రూ.12 వేలకు పెంచినట్లు చెప్పారు. జీతాల పెంపునకు సహకరించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పిఎస్ నాగరాజు, సర్పంచ్‌కు కాంట్రాక్ట్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

టెన్త్ టాపర్‌గా నిలిస్తే రూ.10వేలు

రొంపిచెర్ల: ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తానని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, ఉపాధ్యాయులు అక్బర్‌బాషా, ఇర్ఫాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



పలమనేరు: యూటీఎఫ్ 50వ ఆవర్భావ దినోత్సవాన్ని గురువారం స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గురుమూర్తి, ప్రకాష్, ప్రసన్నకుమార్, బాబు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నామట్టి..నాదేశం



పుంగనూరు : చంద్రమాకులపల్లెలో..



సోమల : కందూరులో మానహారం



పులిచెర్లలో గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ

పుంగనూరు: ప్రభుత్వం నిర్వహిస్తున్న నామట్టి-నా దేశం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి కోరారు. గురువారం చంద్రమాకులపల్లె సచివాలయం వద్ద ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ చెంగారెడ్డితో కలసి ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటి భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని, ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జయనారాయణరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, రమణ, బావాజాన్, రెడ్డెప్ప పాల్గొన్నారు.

సోమల: మండలంలోని కందూరు, ఇరికిపెంట, నెల్లిమంద, కామిరెడ్డిగారిపల్లె పంచాయతీలలో నా దేశం-నా మట్టి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఈశ్వరయ్య తోపాటు ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు మాట్లాడారు. ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. అనంతరం ఆయా పంచాయతీల్లో శిలాఫలకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, ఎంపీడీఓ నాగరాజ, సర్పంచులు మసూద్, రెడ్డెప్ప, శ్రీదేవి, చంద్రకళ, ఎంపీటీసీ సభ్యులు వేముల హరినాథ్, కళ్యాణి పాల్గొన్నారు.

సదుం: పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఏపీడీ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం కలకటవారిపల్లె సచివాలయంలో నాభూమి-నాదేశం కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఏపీఓ శివశంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగిఉండాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి అన్నారు. గురువారం పులిచెర్లలో నాభూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ చేశారు. శిలాఫలకం ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కల్లూరు సీఐ శ్రీనివాసులు, సర్పంచ్ రాణెమ్మ, ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజశేఖర్, ప్రభాకర్, గోవిందరెడ్డి, గోవర్ధన్, రవీంద్రరెడ్డి, ఏపీఓ షౌకత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. బండకిందపల్లె, పెద్దగొట్టిగల్లు, బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలలో మన మట్టి-మన దేశం, మనభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారిని ఎన్నడూ విస్మరించరాదని, వారి స్ఫూర్తితో ముందుకుపోవాలన్నారు. అనంతరం రామచంద్రాపురం కాలనీ, సర్వర్‌పేట గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఎంపీడీఓ రాజేంద్ర, సర్పంచులు అన్సర్‌బాషా, సుష్మా, ఎంపీటీసీ లక్ష్మి, కార్యదర్శులు హరిబాబు, వెంకటరమణ, హుస్సేన్, ఏపీఓ బాలమురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు కమలాకర్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, యుగంధర్ రెడ్డి, యర్రంరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు మురళి, మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పలమనేరు: నాభూమి-నాదేశం, నేలతల్లికి నమస్కారం- వీరులకు వందనం అనే నినాదంతో గురువారం మున్సిపల్ సిబ్బంది గురువారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ తెలిపారు. మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జీడిమాకులపల్లె, కల్లుపల్లె, దండపల్లె, కలగటూరు గ్రామాల్లో నా భూమి-నా దేశం, నేల తల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు నిర్వహించారు. తొలుత గ్రామ సచివాలయం నుంచి ర్యాలీగా వెళ్లి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ చేశారు. అమరవీరుల సంస్మరణార్థం మొక్కలు నాటారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, వైస్ ఎంపీపీ ఉమాదేవి, సర్పంచులు బీరుగౌడు, శ్యామలమ్మ, ఎంపీటీసీలు సుమిత్రమ్మ, జయచంద్ర, భారతి, నాయకులు రెడ్డెప్ప, హేమాద్రిరెడ్డి, పట్టాభిరామయ్య, గోపిక్రిష్ణ, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



రొంపిచెర్ల : బొమ్మయ్యగారిపల్లెలో..



సదుం : కలకటవారిపల్లెలో..



పలమనేరు : ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు



గంగవరం మండలంలో..



పెద్దపంజాణి : చిలకపుత్తూరులో..

పెద్దపంజాణి: మండలంలోని చిలకపుత్తూరులో నాభూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. శిలా ఫలకం ఆవిష్కరించారు. జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు మొక్కలు నాటారు. సర్పంచ్ ఆవుల అరుణ మాట్లాడారు. పీఎస్‌లు గణపతి, జబ్రుల్లా, ఉపాధి హామీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.